ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రోటోకాల్ శాఖ – ఒక్కొక్క వాహనానికి నెలకు (160) లీటర్లు మరియు పైగా ఇంధన వినియోగం – హైదరాబాద్ లో ప్రోటోకాల్ విధులు ప్రయోజనం కోసం 2018, జూన్ మరియు 2018, జులై నెలకు గాను (1227) లీటర్లకు పైగా అధిక ఇంధనాన్ని వినియోగించిన (03) వాహనాలకు సడలింపు – ఉత్తర్వులు - జారీ చేయడమయింది.

సాధారణ పరిపాలన (ప్రో.బి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెం.267 **తేది:07-02-2019**

ఈ క్రింది వాటిని చదవండి.

1. ప్రభుత్వం జి.ఓ.ఎంఎస్.నెం.529 జిఏ (ఓపి.II) శాఖ, **తేది:**13.09.1990.
2. ప్రభుత్వం మెమో నెం.316/జిహెచ్.I/2004-2, **తేది:**26-07-2004
3. డైరెక్టరు, ప్రోటోకాల్ శాఖ, నవలూరు, మంగళగిరి వారి నుండి వచ్చిన లేఖ నెం. 3774/సి2/డిఓపి/2019-06 & 07 **తేది:**23.01.2019

ఉత్తరువు :

పై మొదటి నిర్దేశంలోని ప్రభుత్వం జి.ఓ లో జారీ చేసిన ఉత్తర్వులు లను సడలిస్తూ మెస్సర్స్ తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరా కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్ వారికి బాకీపడి ఉన్న ఇంధన బిల్లులను పరిష్కరించడానికిగాను 2018, జూన్ మరియు 2018, జులై నెలకు గాను హైదరాబాద్ లో ప్రోటోకాల్ విధులు ప్రయోజనం కోసం 160 లీటర్లకు పైగా 03 వాహనాలకు గాను 1227 లీటర్ల ఇంధనాన్ని అధికంగా వినియోగించుకున్నందుకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేయాలని పైన పేర్కొన్న 3వ నిర్దేశంలో డైరెక్టరు, ప్రోటోకాల్ శాఖ వారు కోరటమైనది.

2. ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించిన మీదట, ఈ ఉత్తరువుకు జత చేసిన అనుబంధంలో చూపిన విధంగా 2018, జూన్ మరియు 2018, జులై నెలల్లో హైదరాబాద్ లో ప్రోటోకాల్ విధులు ప్రయోజనం కోసం 160 లీటర్లకు పైగా 03 వాహనాలకు గాను 1227 లీటర్ల అదనపు ఇంధనాన్ని అధికంగా వినియోగించడంలో ప్రోటోకాల్ శాఖ డైరెక్టరు తీసుకొన్న చర్యకు ప్రభుత్వం ఇందుమూలంగా ఆమోదం తెలుపుతున్నది.

3. అధిక ఇంధన బిల్లుల చెల్లింపు కోసం ప్రోటోకాల్ శాఖ డైరెక్టరు చర్య తీసుకోవాలి.

4. అమలులో ఉన్న నియమాల ప్రకారం ఈ ఉత్తరువుకు ఆర్థిక శాఖ యొక్క సమ్మతి అవసరం లేదు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

లెఫ్టినెంట్ కల్నల్ ఎం. అశోక్ బాబు
ప్రభుత్వ అదనపు కార్యదర్శి (ప్రోటోకాల్)

క్రింది వారికి :

ప్రోటోకాల్ శాఖ డైరెక్టరు, నవలూరు.
చెల్లింపులు & ఖాతాల అధికారి, ఇబ్రహీంపట్నం, విజయవాడ
ఉప చెల్లింపులు & ఖాతాల అధికారి, ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి.
ఎస్ఎఫ్ / ఎస్సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి

జి.ఓ.ఆర్.టి.నెం:267, జి.ఏ (ప్రొ.బి) శాఖ, తేదీ:07-02-2019 కు అనుబంధం.

(2018, జూన్ మరియు 2018, జులై **నెలకు గాను)**

హైదరాబాద్ లో ప్రోటోకాల్ విధులు కోసం ఇంధన వినియోగాన్ని చూపించే పట్టిక.

నెల	*వాహనం సంఖ్య*	*తయారీదారు*	*వినియోగించిన మొత్తం ఇంధనం*	*ప్రభుత్వం అనుమతించినట్టి లీటర్ల సంఖ్య*	*అవసరత, సడలింపు మినహాయింపు*
జూన్, 2018	ఏపి 09 CW 4421	ఇన్నోవా	192	160	32
	ఏపి 09 CG 5502	ఒప్త్రా	503	160	343
	ఏపి 9 AY 33	కార్మి	207	160	47
		మొత్తం	**902**	**480**	**422**
జులై, 2018	ఏపి 09 CW 4421	ఇన్నోవా	628	160	468
	ఏపి 09 CU 1	కరోల్లా	360	160	200
	ఏపి 09 CG 5520	ఒప్త్రా	297	160	137
		మొత్తం	**1285**	**480**	**805**
	సంపూర్ణ మొత్తము		**2187**	**960**	**1227**

మొత్తం మినహాయింపును ఇచ్చిన ఇంధనం లీటర్లలో = 1227 లీటర్లు.

లెఫ్టినెంట్ కల్నల్ ఎం. అశోక్ బాబు
ప్రభుత్వ అదనపు కార్యదర్శి (ప్రోటోకాల్)

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి